నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
ఆదివారం | 09 ఫిబ్రవరి 2025 పేజీలు 8

హరిహర క్షేత్రంలో
# ముగిసిన బ్రహ్మోత్సవాలు


స్వామి వారికి చక్రస్నానం నిర్వహించిన వేద పండితులు

2లో

- రబీ సీజన్ కు 100 మేట్రిక్ టన్నులు ఆర్బీకేలకు మంజూరు..
- ప్రభుత్వ ధర రూ.266.50 పైసలు ..డిమాండును బట్టి విక్రయం..
- ఒక ఫెర్టిలైజర్ షాపులో బస్తా ధర రూ.380 లు బ్లాక్ అమ్మకం.
- గోదాంలో నిల్వ ఉంచిన బిల్లులు లేని 110 బస్తాల యూరియా గుర్తింపు..
- నిబంధనలకు విరుద్ధంగా యూరియా బస్తాలను అమ్మకాలు చేస్తున్నా ఫర్టిలైజర్ వ్యాపారస్తులు
- మాముళ్ళు తీసుకుంటూ నకిలీ మందుల విక్రయానికి ఏఓ పోత్సాహం.. సర్పంచ్ బాలేశ్వర రెడ్డి ఆరోపణ


చాగలమర్రిలో
# యూరియా కొరత..?

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలో రబీసీజన్లో రైతులు అధిక శాతంలో సోద్ద పంటను సాగు చేయడంతో ఎరువుల వినియోగం ఏక్కువగా ఉంది. దీంతో మండలంలో యూరియాకు అత్యధిక డిమాండు ఉంది. ప్రభుత్వం చాగలమర్రి పరిధిలోని 5 ఆర్బికెలకు గత రెండు నెలల నుండి 100 మేట్రిక్ టన్నులు అంటే సుమారు రెండు వేల బస్తాల యూరియాను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఏక్కువ శాతం రైతులు యూరియాను వినియోగించటంతోడిమాండ్ పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకోని చాగలమర్రిలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ట్రేడర్స్ ఏరువుల దుకాణదారుడు రహస్యంగా ఉన్న అతని గోదాముల్లో నిల్వ ఉంచి ఒక బస్తా యూరియాను రూ.380 నుండి రూ.400లకు విక్రయిస్తున్నట్లు రైతుల ద్వారా సమాచారం. ఈ విక్రయం కూడా కోనుగోలు చేసే రైతులకు బిల్లు లేకుండా విక్రయిస్తున్నట్లు తెలిసింది.బిల్లు అడిగితే స్టాకు లేదంటున్నారని రూ.380లు అధిక ధర మిగతా 2లో


గోదాంలో నిల్వ ఉంచిన స్టాక్ అమ్మకాలు నిలిపివేసిన వ్యవసాయ అధికారి ( ఫైల్ ఫోటో )

10 మద్యం దుకాణాలకు
# 133 దరఖాస్తులు

- రాయలసీమలో మొదటి స్థానంలో ఉన్న కర్నూలు జిల్లా
- 10వ తేదీన కేటాయింపులు


వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తమ ప్రభుత్వం వస్తే గీత కార్మికులకు ప్రత్యేకంగా మద్యం దుకాణాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా తెదేపా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు కర్నూలు జిల్లాలో 10 దుకాణాలను గీతకార్మికులైన గౌడ్, ఈడిగలకు కేటాయించారు. జనవరి 27వ తేదీన దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చిన ఎక్సైజ్ శాఖ ఫిబ్రవరి 5వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక దుకాణం, ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధి ఒక దుకాణం,కృష్ణగిరిలో ఒక దుకాణం, కౌతాళంలో మిగతా 2లో

జిల్లా నీటి హక్కుల పరిరక్షణ కోసం
## ఎంతటి పోరాటానికైనా సిద్ధం..!

- టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** జిల్లా నీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు,ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై కుంబళనూరు–చిలకలపర్వి మధ్య నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మించేందుకు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ బ్రిడ్జి కమ్ బ్యారేజీ వల్ల మిగతా 2లో

శ్రీశైలంలో మద్యం తాగుతూ దొరికిన
## వైసీపీ నేత


శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మద్యం తాగుతూ దొరికిన వైసీపీనేత

**శ్రీశైలం,మేజర్:** శ్రీశైల మహా క్షేత్రంలోని దేవస్థానం ఉద్యోగి ఇంట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రజాక్ మద్యం తాగుతూ పోలీసులకు దొరికిపోవడం సంచలనంగా మారింది.దేవస్థానం ఇంజినీరింగ్ విభాగంలో పని చేసే ఒప్పంద ఏఈ ఇంట్లో వైకాపా నాయకుడు మద్యం తాగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.దీంతో ఒకటో పట్టణ పోలీసులు ఆ ఇంటి వద్దకు చేరుకొని మద్యం తాగిన వారి ఇరువురిని స్టేషన్కు తరలించారు. క్షేత్ర పవిత్రతను భంగం కలిగిస్తూ మద్యం సేవించిన వారి ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు సిఐ ప్రసాద రావు తెలిపారు.

**దేవస్థానం ఒప్పంద ఉద్యోగిపై చర్యలు :** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఒప్పంద ఉద్యోగి మద్యం సేవించడంపై దేవస్థానం చర్యలు మిగతా 2లో

మహాకుంభమేళాకు వెళ్లే
## నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు



- నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

**నంద్యాలఅర్బన్,మేజర్‌న్యూస్:** మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు శుభవార్త చెప్పిందని నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లాడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మిగతా 2లో

బీసీ వసతి గృహంలో
## మధ్యాహ్న భోజనం ఇడ్లీలేనా..?


ఇడ్లీలు చూపిస్తున్న దృశ్యం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బోధనం బాలనాగన్న, ఏపీ దళిత సమాఖ్య నాయకులు రుద్రయ్యలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్‌కు వెళ్ళి మిగతా 2లో

సూర్య



# 10 మద్యం దుకాణాలకు 133 దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

ఒక దుకాణం గౌడకులస్తులకు కేటాయించారు. ఇక, ఆదోని మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో ఒక దుకాణ ం, రూరల్‌లో ఒకటి, మద్దికెర, కోసిగి, చిప్పగిరి, ఆస్పరి మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున ఈడిగ కులస్తులకు మద్యం దుకాణాలు కేటాయించారు. రాయలసీమలో కర్నూలు జిల్లా నుండి అత్యధికంగా దరఖాస్తులు నమోదయినట్లు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఎం.సుధీర్‌బాబు తెలిపారు. 10 దుకాణాలకు 133 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 దరఖాస్తులు రాగా, ఎమ్మిగనూరుకు 12, ఆదోనికి 15, కృష్ణగిరికి 2, ఆదోని రూరల్‌కు 10, కౌతాళంకు 8, మద్దికెరకు 4, కోసిగికి 9, చిప్పగిరికి 4, ఆస్పరికి 7 దరఖాస్తులు వచ్చాయి. 10వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో దుకాణాల కేటాయింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా కేటాయింపుల కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు తెలిపారు.

# హరిహర క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**కర్నూలు కల్చరల్,మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక సంకల్పాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. గత నెల 30వ తేదీన ధ్వజారోహణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు పదిరోజుల పాటు వైభవంగా నిర్వహించారు. ఉదయం పవిత్ర తుంగభద్ర నదిలో వేద పండితులు స్వామి వారికి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. స్వామి వారికి చక్రస్నానం నిర్వహిస్తున్న సందర్భంలో మూడు గరుడ పక్షులు వచ్చి చక్రస్నానం నిర్వహిస్తున్న పైభాగంలో ప్రదక్షిణలు చేసి వెళ్లడం భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. పదిరోజుల పాటు భక్తిశ్రద్ధలతో తిరుమలలో నిర్వహించే విధంగానే ఇక్కడ కూడా నిర్వహించడం వల్ల స్వామి వారి అనుగ్రహం వల్లనే గరుడ పక్షులు ప్రదక్షిణలు చేశాయని భక్తులు చెప్పుకుంటున్నారు. అలాగే చక్రస్నానానికి ముందు తేలికగా ఉన్నటువంటి స్వామి విగ్రహం చక్రస్నానం అనంతరం బరు వెక్కిపోవడం కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి మహిమకు నిదర్శనమని పండితులు తెలిపారు. బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో నగర బ్రాహ్మణ సంఘం నేతలు దుర్గా ప్రసాద్, శ్రీధర్,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మద్యం తాగుతూ దొరికిన వైసీపీ నేత

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టింది.దేవస్థానంలో సహాయ ఇంజనీరుగా ఒప్పంద పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వి.రాజేశ్వరరావు శుక్రవారం రాత్రి శ్రీశైలంలో తన నివాస గృహంలో ఎం.ఎ.రజాక్ అనే స్థానికుడితో కలిసి మద్యం సేవిస్తున్నట్లుగాను, సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వారిరువురిని పోలీస్ స్టేషన్ తరలించి,స్టేషన్కు బెయిల్ మంజూరు చేసినట్లుగాను దేవస్థానం దృష్టికి వచ్చినదని ఈవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కాగా దేవదాయచట్టం 30/1987 అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం,మాంసాహారాన్ని భుజించడం పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ విషయమై క్షేత్ర పరిధిలో పలుచోట్ల సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వి.రాజేశ్వరరావు, సహాయ ఇంజనీరు వారిని విధుల నుంచి నిలుపుదల చేయడం జరిగిందనీ తెలిపారు.సదరు మద్యం సేవించిన వ్యక్తులు ఇరువురిపైనా కూడా చట్టపరంగా కేసు నమోదు చేసి తగు దర్యాప్తు జరిపించవలసినదిగా దేవస్థాన భద్రతా విభాగం ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్,శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.శ్రీశైల క్షేత్ర పరిధిలో మద్యం సేవించుట,పొగత్రాగుట. జూదమాడుట,మత్తుపదార్థాలను సరఫరా చేయుట,విక్రయించుట, సేవించుట మొదలైనవి నిషేధము, నిషిద్ధమనీ ఇందుకు భిన్నముగా వ్యవహరించిన సిబ్బంది అయినా, మరే ఇతర వ్యక్తులు అయినా చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయని ఈవో హెచ్చరించారు.

# మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం ఎంపీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని డోన్, కర్నూలు రైల్వేస్టేషన్ల మీదుగా మహాకుంభ మేళా కోసం వెళ్లే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని తెలిపారు. ట్రైన్ నంబర్ 07117/07118 తిరుపతి – దానపూర్ – తిరుపతి రైలు నంద్యాల జిల్లాలోని డోన జంక్షన్ రైల్వే స్టేషన్ నుంచి 15వ తేదీ శనివారం 6.30 బయలుదేరి ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌కి 16వ తేదీ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు చేరుకుంటుందని అన్నారు. తదనంతరం మళ్లీ తిరుగు ప్రయాణంలో 17వ తేదీ సోమవారం రాత్రి 8.30 గంటలకు ప్రయాగరాజ్‌లో బయలు దేరి డోన్ జంక్షన్‌కు 19వ తేదీ బుధవారం ఉదయం 5.45 గంటలకు చేరుకుంటుందని అన్నారు. ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్‌కు వెళ్తుందని ఎంపీ వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయానం చేయవచ్చునని ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించుకోవాలని కోరారు.

# లారీ ఢీకొని బిచ్చగాడు మృతి




**కర్నూల్ క్రైమ్ ,మేజర్ న్యూస్:** నగరంలోని బళ్లారి చౌరస్తా వద్ద లారీ ఢీకొని అయ్యన్న(70) బిచ్చగాడు మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం చౌరస్తాలో బిక్షం అడుక్కుంటు జీవనం కొనసాగిస్తున్న అయ్యన్న స్థానిక ఎన్టీఆర్ బిల్డింగుల్లో నివాసం ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం అయ్యన్న రోడ్డు దాటుతుండగా అవతలి వైపు నుంచి ఏపీ 39 కె 7749 నంబర్ కదా లారీ వేగంగా వచ్చి అతని ఢీకొడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలాని కి వచ్చి ఐఎన్ఆర్ శివాని పోస్టుమార్టం తరలించారు. అనంతరం లారీని అదుపులోకి తీసుకొని లారీ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేశామని సీఐ మన్సరుద్దీన్ తెలిపారు.

# చాగలమర్రిలో యూరియా కొరత..?

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిస్తే యూరియా బస్తాలు ఇస్తున్నారని, అత్యవసర పరిస్థితులలో కొనుగోలు చేయవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఆ దుకాణంలో ఉన్న యూరియా బస్తాలు వివిధ రైతుల పేర్లతో ఆర్బికెల్లో కొనుగోలు చేసినట్లు డి కొత్తపల్లి గ్రామం రైతు, వనిపెంటర్ సర్పంచ్ రేనాటి బాలిశ్వర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం ఆర్బికెల ద్వారా రూ.266.50 ధరకు విక్రయిస్తుంది. అయితే ఈ ఆర్బికెల్లో డిమాండును బట్టి, మంజూరైన స్టాకును బట్టి రైతులకు 2 నుండి 10 బస్తాల వరకు విక్రయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏరువుల ధరలు పెరిగి, డిమాండు బాగా పెరగడంతో వ్యాపారస్తులు ఏరువులను అధిక ధరల విక్రయించి రైతుల నడ్డివిరుస్తున్నారని వారు వాపోతున్నారు. అంతే కాకుండా పంట దిగుబడులు బాగా వచ్చిన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్ర నష్టాన్ని చవ్విచూడవలసి వస్తుందని రైతుల ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.



సర్పంచ్ రేనాటి బాలీశ్వర్ రెడ్డి

**ఏఓకు సమాచారం అందించినా పట్టించుకోలేదు: రైతు సర్పంచ్ బాలీశ్వరరెడ్డి, డి.వనిపెంట. గ్రామం :** చాగలమర్రిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడర్స్ ఏరువుల దుకాణానికి రైతులు ఏరువుల కొనుగోలుకు వెళ్ళి 5 బస్తాల యూరియా కావాలని కోరగా బస్తా ధర రూ.380 చెల్లించాలని దుకాణ యజమాని తెలపగ అందుకు నిరాకరించి ప్రభుత్వ ధరకు ఇవ్వాలని కోరగా స్టాక్ లేదన్నాడన్న సమాచారాన్ని స్థానిక ఏఓ రంగనేతాజికి అందించగా ఆయన దుకాణ యజమానికి సమాచారం ఇచ్చి యూరియా స్టాకును ఇతర ప్రాంతంలోకి తరలించాల్సిందిగా సూచించాడన్నారు. దీంతో అప్రమత్తమైన ఏరువుల దుకాణం యజమాని యూరియా బస్తాల నిల్వలను అప్పటికప్పుడే ఇతర గోదాంలోకి మార్చినట్లు రైతు, డి.వనిపెంట గ్రామ సర్పంచ్ బాలీశ్వరరెడ్డి తెలిపారు. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ మరియు విత్తన విక్రయ దుకాణ దారులను నుండి ప్రతి నెల భారీ మొత్తంలో మాముళ్ళు వసూలు చేస్తూ నకిలీ మందుల విక్రయానికి ప్రోత్సహిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ విషయం కూడా కొన్ని రోజుల క్రితం ఆయన దృష్టికి తీసుకెళ్ళినట్లు బాలీశ్వరరెడ్డి తెలిపారు. శనివారం నామమాత్రంగా నిర్వహించిన తనిఖీల్లో అధిక మొత్తంలో స్టాకు ఉన్న కొద్ది మాత్రం నిల్వలను మాత్రమే గుర్తించి చేతులు దులుపుకున్నట్లు ఆయన ఆరోపించారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి స్థానిక అధికారులపై చర్యలు చేపట్టి, రైతులకు న్యాయం చేయాలని రైతు బాలీశ్వరరెడ్డి కోరుతున్నారు.

**శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడర్స్ ఫెర్టిలైజర్స్ గోదాంలో 113 బస్తాల యూరియా గుర్తించాం: ఏఓ రంగనేతాజి :** చాగలమర్రిలో నిర్వహించిన తనిఖీలో ముత్యాలపాడు బస్టాండులో ఉన్న శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఫెర్టిలైజర్స్కు సంబంధించిన చింతలచేరువు రోడ్డులో ఉన్న గోదాంలో నిల్వ ఉన్న 113 బస్తాల యూరియాను గుర్తించామని, వాటికి సంబంధించిన బిల్లులు లేకపోవడం, విఏఏ ప్రసన్నకుమార్రెడ్డి. విహెచ్ఎ ఫారూక్ తదితరులున్నారు.

# జిల్లా నీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం..!

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ జలాలు పెరుగుతాయని,చుక్క నీరు కూడా తీసుకోమని కర్ణాటక ఇంజనీర్లు చెబుతున్నారని వారి మాటలు నమ్మలేమన్నారు. బ్యారేజీ నిర్మాణం చేసిన తర్వాత కర్ణాటక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అక్రమంగా తంగభద్ర జలాలు తరలించుకుపోయే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా కర్నూలు జిల్లాలో మంత్రాలయం,ఎమ్మిగనూరు,కోడుమూరు నియోజకవర్గంలోని నదితీర గ్రామాల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లా, రాయలసీమ రైతులకు అన్యాయం చేసి కర్ణాటక చేపట్టే ఇలాంటి అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుంటామన్నారు. ఈ విషయమై సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్,జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లా నీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జగన్ 2.0 ఫార్ములా గురించి మాట్లాడుతుంటే సెల్‌ఫోన్ గుర్తుకు వస్తుందన్నారు. తాను 2.0ఫార్ములాతో అధికారంలోకి వస్తాను 30ఏళ్లు సిఎంగా నేను ఉంటానని ప్రగల్భాలు పలికారు నీవు రాష్ట్ర ప్రజలకు ఏమి చేశావని నిన్ను చేరదీస్తారన్నారు. ఇక నీవు శాశ్వతంగా రాజకీయాలకు స్వస్తి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర,నాగేశ్వరరావు యాదవ్,రవికుమార్,తిరుపాల్‌బాబు, ఎల్లప్ప,ముంతాజ్,సత్రం రామ క్రిష్ణుడు,అకీల్,బేత క్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం ఇడ్లీలేనా..?



పగిలిపోయిన ఫ్లోరింగ్‌ను చూపిస్తున్న దృశ్యం



మంచపై నిల్వ ఉంచిన కూరగాయలు

(మొదటి పేజీ తరువాయి)

చూడగా వార్డెన్ సురేష్ వంట మనిషి శివకుమార్, వాచ్‌మెన్ సుధాకర్‌లు అందుబాటులో లేరు. ట్యూటర్ పాములేటి హాజరుగా ఉన్నారు. ఈ సందర్భంగా బీసీ వార్డెన్ సురేష్‌కు బాలనాగన్న ఫోన్ చేయగా తాను పెళ్లిలో ఉన్నట్లు తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడుగగా 48 మంది అని చెప్పారు. అయితే ఆ సమయానికి 12 మంది విద్యార్థులుమాత్రమేహాజరులో ఉన్నారు. వంటగదిని పరిశీలించగా ఉదయం చేసిన ఇడ్లీలు మిగిలిపోయి ఉన్నాయి.మధ్యాహ్నం12.30 గంటలకు విద్యార్థులకు భోజనం అందించాల్సి ఉండగా 11.30 గంటలైనప్పటికీ వంట మనిషి హాజరుగా లేరు. ఆళ్ళగడ్డ నుంచి వచ్చి వంట ఎప్పుడు చేసి విద్యార్థులకు ఎప్పుడు వడ్డిస్తారని బాలనాగన్న ప్రశ్నించారు. అలాగే విద్యార్థులు ఉపయోగించాల్సిన మంచాన్ని కూరగాయలకు ఉపయోగించడం సరైన పద్దతి కాదని అన్నారు. విద్యార్థులు తమకు



విద్యార్థులతో మాట్లాడుతున్న బాలనాగన్న

మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎస్సీ హాస్టల్‌ను సందర్శించగా 80 మంది విద్యార్థులకు గాను 8 మందే హాజరుగా ఉన్నారు. ఈ విషయంపై వార్డెన్ శంకరయ్యను అడుగగా రెండవ శనివారం అయినందున విద్యార్థులు లేరని అన్నారు. అలాగే హాస్టల్‌లో ఫ్లోరింగ్ అంతా పగిలిపోయి ఉండటాన్ని పరిశీలించారు. ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ శంకరయ్య మాట్లాడుతూ ప్రహరీగోడ నిర్మాణం, గేటు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, మరుగు దొడ్ల మరమ్మత్తులకు రూ.29 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. రెండు హాస్టళ్ళ వివరాలన్నింటినీ తాను జిల్లా కమిటీకి తెలియజేస్తానని బాలనాగన్న తెలిపారు.

# శ్రీశైలం,శిఖరేశ్వరం వద్ద తప్పిన ప్రమాదం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైలం, శిఖరేశ్వరం వద్ద శనివారం రాత్రి భక్తులకు ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల మేరకు..కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా నుండి భక్తులు కారులో మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం వస్తుండగా వారు ప్రయాణించే కారులో షార్ట్ సర్క్యూట్ జరిగింది. శిఖరేశ్వరం వద్ద కారును ఆపే సమయంలో హెడ్ లైట్ నుంచి పొగలు ప్రారంభమై మంటలు చెల్లారేగుతున్న క్రమంలో వెంటనే వారు అప్రమత్తమే కారు దిగి నీటితో తో ఆర్పివేశారు.ఎలాంటి ప్రమాదం జరగపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# రోడ్డు భద్రతపై లారీ డ్రైవర్లకు అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మల్లికార్జున గుప్తా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎస్‌డిపిఓ జవాలి అల్ఫోన్స్ సూచనల మేరకు శనివారం విజయ డెయిరీ వద్దనున్న లారీ అసోసియేషన్ కార్యాలయంలో భారీ వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లైసెన్స్, ఇన్సూరెన్స్, పర్మిట్లు తదితర వాటి ఆవశ్యకత గురించి తెలిపారు. డ్రైవర్లకు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత వివరించారు. హిట్ అండ్ రన్, మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘనలకు విధించే శిక్షలపై అవగాహన కల్పించారు. చలానాల పెంపు, నగరంలో ప్రవేశించే, నిష్క్రమించే సమయాలను వారికి వివరించారు. దీని ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గించొచ్చని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్లు అనుసరించాల్సిన విధుల గురించి తెలిపారు. ఈ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్ట వచ్చని అన్నారు.

# వేగం నియంత్రణలోకి రాక.. కారు బోల్తా..

**భార్య మృతి..భర్తకు గాయాలు**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** అతివేగంతో రహదారి పై వెళ్తున్న కారు వేగం నియంత్రణలోకి రాకపోవడంతో జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఈఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా, భర్త గాయాలపాలైయ్యాడు. వివరాలలోకి వెళితే శనివారం ఉదయం 7: 30గంటల సమయంలో హైదరాబాద్ నుండి సత్యసాయి జిల్లా, బత్తలపల్లి మండలం, గుమ్మలకుంట గ్రామానికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి, భార్య పోలం మహేశ్వరిలు వెళ్తుండగా, కారు వేగం నియంత్రణలోకి రాకపో వడంతో కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం, మంగంపల్లి గ్రామ స్టేజి వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారి పై డివైడర్‌ను ఢీ కొనడంతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పోలం మహేశ్వరి(33) అక్కడికక్కడే మృతి చెందగా, భర్త పవన్‌కుమార్‌రెడ్డి గాయాలైయ్యాయి. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గురై మృతి చెందిన మహిళ పోలం మహేశ్వరిని, గాయాలపాలైన పవన్‌కు మార్‌రెడ్డిని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.


గాయాలపాలైన పవన్‌కుమార్‌రెడ్డి


మృతి చెందిన పోలం మహేశ్వరి(33)

## నవీన్ అండ్ టీ బార్ హోటల్‌ను ప్రారంభించిన భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పా టు చేసిన నవీన్ అండ్ టీ బార్ హోటల్‌ను టీడీపీ యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ శిరివెళ్లకు చెందిన నవీన్ అందరికి అనుకూలంగా ఉండాలని ఆర్యవైశ్య సోదరులతో ఈ టిఫిన్ సెంటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. హోటల్‌కు వచ్చే వారికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఇడ్లీలో వెండి నాణెలు, అలాగే ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, తదితర బహుమతులు అంది చనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటం శ్రీకాంత్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


హోటల్‌ను ప్రారంభిస్తున్న భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి

## తప్పించుకోవాలని ప్రయత్నించిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:**

మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని వంకదార చిన్న చెన్నప్ప తండ్రి యేసన్న (40) అను వ్యక్తి అన్సర్ బాషా అనే వ్యక్తికి సంబంధించిన స్థలం పంచాయితీ చేస్తానంటూ రూ.2లక్షలు తీసుకొని మరో రూ.5లక్షలు డిమాండ్ చేశాడని అన్నారు. ఈ విషయంపై సి.ఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి వాహనంలో బెలుంకు తరలిస్తుండగా మార్గమధ్యలో పోలీసులను చంపాలనే ఉద్దేశంతో రన్నింగ్ వాహనంలో స్టీరింగ్ బలవంతంగా తిప్పడంతో వాహనంలో ఉన్న నలుగురు పోలీసులకు గాయాలయ్యాయి. సదరు విషయం కొలిమిగుండ్ల కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయి వంకదార చిన్న చెన్నప్పపై కొలిమిగుండ్ల పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

## శనగ పంట దగ్ధం దాదాపుగా రూ. రెండు లక్షల ఆస్తి నష్టం


పంట దగ్ధమవుతున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుంకేసుల బాట వద్ద మిడుతూరు గ్రామానికి చెందిన విద్య పోగుల సుజ్ఞానం అనే రైతుది శనగ పంట గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు .ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు మిడుతూరు గ్రామానికి చెందిన విద్యా పోగుల సుజ్ఞానం అనే రైతు సుంకేసుల గ్రామ పొలిమేరలో నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పొలంలో శనగ పంటను వేశాడు.శనగ పంటను కోసి నూర్పిడి కోసం ఒకే చోట శనగ పంటను కుప్పగా వేశారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు శనగకు పంటకు నిప్పు అంటించడంతో ఆ పంట మంటల్లో బుడిదయింది. రైతు కన్నీరు మున్నీరయ్యాడు ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయంలో దుండగులు పంటను అందించడంతో రైతు కన్నీరు మున్నీరయ్యా డురైతు సుజ్ఞానం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపారు. దాదాపుగా రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని లబోదిబోమన్నాడు చేతికొచ్చిన పంటను దగ్ధం చేయడంతో నిప్పు పెట్టిన వారిని గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని కోరారు దీనిపై ప్రభుత్వం స్పందించి రైతుకు సహాయం అందించాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

మండలంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు టీడీపీ నాయకుడు జిక్రియ బాష తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సయ్యద్ మొహబూబ్ సాహెబ్ జ్ఞాపకార్థం సందర్భంగా మెడినా హెల్త్ కేర్ సెంటర్, కిమ్స్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం స్థానిక గ్లోబల్ జీనియాస్ స్కూల్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నీ, ఈ శిబిరానికి ఎంబిబిస్, ఎండి వంటి అనుభవం కలిగిన డాక్టర్ల ద్వారా గుండెకు కంటికి సంబంధించన వైద్య పరీక్షలు ఉచితంగా చేసి అందుకు అవసరమైన మందులు ఉచితంగా అందించబడున్నని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## క్రైమ్ స్పాట్

# నీటి బావిలో పడి మహిళ మృతి

**తుగ్గలి,మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో శనివారం ఉదయం కూలీ పనికి వెళ్లిన చాకలి మధులక్ష్మి(42)అనే మహిళ ప్రమాదవశాత్తు నీటి బావిలో పడి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చాకలి మధులక్ష్మి నీటి కోసం బావి దగ్గరకు వెళ్లి నీటిలో బిందెను ముంచుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని పక్కనే ఉన్న వారి బంధువు గమనించి బావిలో పడ్డ మహిళను కాపాడాలని ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఆమె మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. మరణించిన చాకలి మధులక్ష్మి భర్త రంగన్న హైదరాబాద్‌లో హోంగార్డు ఉద్యోగం చేస్తున్నారు. ఆమె మృతదేహానికి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ విషయంపై తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మృతిచెందిన చాకలి మధులక్ష్మి

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే వ్యక్తి గత వారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని భార్యకు బంధువులు ఎవరు లేరని చిన్న పిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వారిని ఆదుకోవాలని వెంకటేశ్వర్ రెడ్డి, మనోహర్, గ్రామస్తులు కోరారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి


మృతి చెందిన షేక్‌ఖాజా

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణ సమీపంలోని కొత్తపల్లి 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన గల క్రషర్ ఫ్యాక్టరీ నందు విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ ఫ్యాక్టరీ నందు ఈ ఘటన జరిగింది. ఫ్యాక్టరీ యజమానీ మరో వ్యక్తికి ఫ్యాక్టరీని కాంట్రాక్ట్‌కు ఇవ్వగా షెడ్డు వేస్తూ విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని పోలీసులు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# డాలర్ల పేరుతో ఘరానా మోసం

**– రూ.10 లక్షలు ఇచ్చి మోసపోయిన బాధితులు**

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో డాలర్ల పేరుతో నిలువునా మోసపోయిన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు జిల్లా కేంద్రమైన నంద్యాలకు చెందిన మహబూబ్ బాషా, శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మూడు రోజుల క్రితం పరిచయమై రూ.10 లక్షలు ఇస్తే రూ.20 లక్షలు విలువ చేసే విదేశీ డాలర్లు ఇస్తామని నమ్మించారు. రూ.10 లక్షలతో కోవెలకుంట్ల బస్టాండు వద్దకు రావాలని వారు సూచించడంతో మహబూబ్ బాషా, శ్రీనివాసులు నగదు తీసుకుని ఇచ్చి వారి వద్ద నుంచి డాలర్ల మూటను తీసుకుని పక్కకు వెళ్లి మూటను విప్పగా అందులో తెల్ల కాగితాలు ఉండటంతో మోసపోయిన బాధితులు కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్సై మల్లికార్జున్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**సాములపాడు, మేజర్ న్యూస్ :**

అప్పుల బాధ తాళలేక ప్రసాద్ (40) అనే కవులు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మూడు సంవత్సరాల నుండి మండలంలోని జూటూరు గ్రామంలో 12 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మొక్కజొన్న మిరప కంది పంటలు సాగు చేస్తున్నారు ఇందుకోసం సుమారు 26 లక్షలు అప్పులు చేశారు వ్యవసాయంలో పూర్తిగా నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేనని మనోవేదనకు గురి అయి జనవరి 9వ తేదీన పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు వైద్యశాలకు తీసుకువెళ్లి ప్రథమ చికిత్సలు నిర్వహించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు నిర్వహించారు కోలుకోలేక మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

సూర్య

ఆదివారం | 09 ఫిబ్రవరి 2025

# అవినీతి పరుల ఆట కట్టిస్తా.. ఊరిని అభివృద్ధి చేస్తా..

**– బిజెపి సంబరాలు**
**– విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పార్థసారధి**




**కార్యకర్తలతో సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే**

**ఆదోని, మేజర్ న్యూస్ :** అవినీతి పరుల ఆట కట్టిస్తా... ఊరిని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పార్థసారధి పేర్కొన్నారు.దేశ రాజదాని ఢిల్లీ కోటపై బిజెపి జెండానుఎగుర వేయడంతో ఆదోని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. శనివారం స్థానిక భీమాస్ కూడలిలో కార్యకర్తలు, నాయకులు, అభిమానుల మధ్య ర్యాలీ నిర్వహించి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిజెపి 1400మంది ఎమ్మెల్యేలు, 20063మంది ఎంపిలు, రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆశీస్సులతో చక్కటి పరిపాలనను అందిస్తున్నారన్నారు. అదేవిధంగా ఆదోనిలో కూడ ఎవ్వరిని వదల పెట్టను. అందరి లెక్కలను త్వరలోనే తేలుస్తానని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. అవినీతి పరులైన చిన్న చిన్న గ్రూపులను మాత్రమే బయట పెట్టడం జరిగిందన్నారు. ముందుంది ముసళ్ల పండుగ... ఆదోని ప్రజలు దుర్మార్గులకు, దుష్టులకు వ్యతిరేకంగా కబ్జాదారులను తరమికొట్టాలని నాకు ఓటు వేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని నేను వమ్ము చేయనని, బాగోతాలను, అవినీతిలను బయటకు తెస్తాన న్నారు. ఆదోని ప్రజలకు ప్రశాంతమైన జీవితాన్ని అందించడమే లక్ష్య మన్నారు. 8నెలల పాలనలోనే ఊరిని ప్రశాంతంగా చేశానన్నారు. ప్రజలు మరింత సంతోషంగా ఉంటారన్నారు. మీ ఆశీర్వాదం నాకు ఎక్కడికి వెళ్లినా విజయవంతం చేస్తుందన్నారు. 27సంవత్సరాల తరువాత ఢిల్లీ గద్దపై బిజెపి జెండా ఎగురవేయడం ఆనందమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి- ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు. మొట్ట మొదటి సిజేరియన్ ఆపరేషన్ చేయించుకున్న మహిళకు మగ పిల్లవాడు జన్మించారు. ఆ బాబుకు ఎమ్మెల్యే నగదును అందజేశారు. అనంతరం డాక్టర్లతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సిజరియన్ ఆపరేషన్లు ప్రభుత్వ వైద్య శాలలో జరిగేటట్లు ఏర్పాటు చేశామన్నారు. మౌళిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పత్తికొండ డివిజన్‌లోని ప్రభుత్వ వైద్యశాలను 30పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే కె.ఈ శ్యాంకుమార్, డైరెక్టర్‌గా టీడీపీ జిల్లా




**మాట్లాడుతున్న ఎమ్మెల్యే**

ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, న్యాయవాది సురేష్ కుమార్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు బత్తిన లోకనాథ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, కురువ సంఘం డైరెక్టర్ వర్ల శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడు కాకపోతే మరెప్పుడు కాదు..

**– ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్న**



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** వాల్మీకులను ఎస్టీలో చేర్చే బిల్లు ఇప్పుడు కాకపోతే మరేప్పుడు కాదని ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్న పేర్కొన్నారు. శనివారం మంత్రాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ పోరాట కమిటీ గత 40ఏళ్ల నుండి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని ఉధ్యమాలు చేపట్టామన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీరామారావు, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల హయాంలో బోయల( వాల్మీకి) స్థితిగతుల గురించి తెలిపామని, బోయలను ఎస్టీలో చేర్చాలని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్లి పార్లమెంట్‌లో వాల్మీకులను ఎస్టీలో చేర్చే బిల్లు పూర్తవుతుందన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, వాల్మీకులను ఎస్టీలో చేర్చేంతవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం వాల్మీకి నాయకులు జక్కాపురం చిన్న ఈరన్న, లంకారెడ్డి, నదిచాగి మారెన్న, సర్పంచులు తిమ్మప్ప, శివరాముడు, మాజీ సర్పంచులు హనుమంతు, జయన్న, శే షాద్రితిమ్మప్ప, మునెప్ప, వెంకటేష్, వీరేష్, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనులు చేపట్టాలి

**– పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి**
**– సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య**
**పత్తికొండ, మేజర్ న్యూస్ :**

హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనులు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక శాంతి టాలెంట్ స్కూలులో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశానికి సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, మాజీ సర్పంచు సోమశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారన్న, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య, ఏఐటీయుసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతి, సురేంద్రకుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ హుసేన్, లోక్‌సత్తా పార్టీ నాయకులు జయరాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య, గిడ్డయ్యలు మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఆరులక్షల 25వేల ఎకరాలకు సాగునీరు 30లక్షల జనాభాకు తాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న హంద్రీనీవా ప్రాజెక్టు పాలకుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద వీరన్న, సీపీఎం నాయకులు దస్తగిరి, గోపాల్, కాశీ, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు నెట్టికంఠయ్య, రంగన్న, వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య**

## రాజుపాలెంలో గ్రేటర్ రాయలసీమ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ఈ నెల 15, 16వ తేదీల్లో గ్రేటర్ రాయలసీమ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు కిరణ్కుమార్రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ జిల్లా, మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగే ఈ టోర్నమెంట్లో విజేతలకు ప్రథమ, ద్వీతీయ, తృతీయ, చతుర్థ 5.15.016, 12,016. 5.10,016. 5.8,0160 బహుమతులతో పాటు, మెమెంటోలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 9000659990, 958189813లలో సంప్రదించాలని తెలిపారు.

# సబ్సిడీ రుణాలకు గడువు పెంపు - ఎంపీడీఓ గోపీకృష్ణ



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :**

బిసి, ఈబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రీయ, బ్రాహ్మణ, కాపు, తదితర కార్పోరేషన్‌లకు సంబంధించి సబ్సిడి రుణాల గడువు పొడగించినట్లు ఎంపీడీఓ గోపీకృష్ణ తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12వ తేదీ వరకు గడువు పొడగించిందని మండలంలో అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఢిల్లీలో బిజెపి గెలవడంతో నాయకుల సంబరాలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో బిజెపి గెలవడంతో బాణ సంచాలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించి 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై బీజేపీ జెండా ఎగిరిందని ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఫుల్ స్టాప్ పడిందని పలువురు ఆప్ అగ్రనేతలు ఓటమిపాలయ్యారని కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మురళి రామకృష్ణ హేమచంద్ర విజయభాస్కర్ చంద్రారెడ్డి గోపాల కృష్ణయ్య ఆవులయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్న జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఎమ్మిగనూరు ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నేతృత్వంలో చేపడుతున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాల్సింగా కోరారు.

## గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే వాహనాలు సీజ్

**-ఆత్మకూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి**



**శ్రీశైలం, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి తరలివచ్చే భక్తులు గూడ్స్ వాహనాల్లో ప్రయాణించొద్దంటూ ఏపీ రవాణా శాఖ నంద్యాల జిల్లా అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఆత్మకూరు మోటార్, వెహికల్ ఇన్ స్పెక్టర్ ఎ. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..ప్రమాదాల నియంత్రణ,రోడ్డు భద్రత దృష్ట్యా బస్సులు,కార్లు వంటి వాహనాల్లో మాత్రమే ప్రయాణించాలని భక్తులకు సూచించారు.గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాలపై భక్తులకు ఇప్పటికే అవగాహన అవగాహన కల్పించామన్నారు.ఘాట్రోడ్లో సరుకులు రవాణా చేసే వాహనాలో ప్రయాణించడం ప్రమాదకరమన్నారు.గూడ్స్ వాహనదారులకు ప్రయాణికులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే జరిమానా,లైసెన్స్ రద్దు,వాహన సీజ్,పర్మిట్ రద్దు వంటి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై వచ్చే భక్తులు సురక్షిత ప్రయాణాలు చేయాలన్నారు.అలాగే అధిక లోడ్తో కర్నూల్ మీదుగా వచ్చే వాహనాలు ఆత్మకూరు - దోర్నాల వైపు కాకుండా..కర్నూల్ - గిద్దలూరు మీదుగా గుంటూరు వైపు వెళ్లాలన్నారు.

# శ్రీశైలంలో నేడు మల్లన్నకు స్వర్ణ రథోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

దేవస్థానం వైదిక కమిటీ వారి సూచన మేరకు ప్రతీ మాసములో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు స్వర్ణ రథోత్సవం నిర్వహిస్తారు. లోక కల్యాణార్థం ప్రతీమాసం ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది.గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగునున్నదిఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడుతాయి.అనంతరం స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది.భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని దేవస్థానం అధికారులు కోరారు.

# గోనెగండ్ల ఘనంగా మాఘమాస పూజలు



పూజలు అందుకుంటున్న నీలకంఠేశ్వరుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలో మాఘమాసం శనివారం సందర్భంగా నీలకంఠేశ్వర స్వామి దేవాలంలో స్వామి వారికి శివ మాల దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం ప్రాంగణంశివనామస్మరణతో మారుమోగిపోయింది. అలాగే మండల పరిధిలోని గాజులదిన్నె, కులుమాల, అలువాల, హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, చిన్ననేలటూరు" వేముగోడు, గ్రామాల్లో కూడా శివ స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని నీలకంఠేశ్వరదేవాలయ ంలో వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

## జనసేన కోఆర్డినేటర్ సురేష్‌బాబును కలిసిన జనసేన నాయకులు



కోఆర్డినేటర్ సురేష్‌బాబుకు కేక్‌ను తినిపిస్తున్న నాయకులు

**కర్నూలు నగరం,మేజర్ న్యూస్ :** నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబుని కోడుమూరు నియోజక వర్గ జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు జన్మదినం సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# నేడు అవధాన కార్యక్రమం

**కర్నూలు కల్చరల్,మేజర్ న్యూస్ :**
సుప్రసిద్ధ అవధాని బులుసు అపర్ణచే గోదాగోకులం నందు అవధాన కార్యక్రమాన్ని నేడు ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నట్లు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త,ట్రస్టీ పల్లెర్ల నాగరాజు,ముద్రిక సాహితీ స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు పివి భాస్కర్,కార్యక్రమ సమన్వయకర్త తోపుదుర్తి వెంకట్రామ్‌లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నిషిద్ధాక్షరి-మారేడు రాముడు,సమస్య పూరణం డాక్టర్ తోగట సురేష్‌బాబు,వ్యస్తాక్షరి డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లు,దత్తపతి డాక్టర్ కర్తా చంద్రమౌళిని,ఆసువు గౌరెడ్డి హరిశ్చంద్ర రెడ్డి,వర్ణన మాదినేని మధుసూదన్,వారగణనం విద్వాన్ మునీశ్వరరావు,అప్రస్తుత ప్రసంగం తోపుదుర్తి వెంకట్రావు వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య, డివిఆర్ సాయిగోపాల్,విశిష్ట అతిథిగా మత్స్యశాఖ కమీషనర్ కుమావత్ రామశంకర్ నాయక్, ఐఎఎస్,ఆత్మీయ అతిథిగా ఇండస్ మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కెవి రాజశేఖర్‌లు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ జిజ్ఞాసువులు,మాతృభాషాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ ప్రాక్టీస్,బ్లడ్ గ్రూప్ చెకప్..




**వెల్దుర్తి ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శనివారం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ఫస్ట్ ఎయిడ్ ప్రాక్టీస్ మరియు బ్లడ్ గ్రూప్ చెకప్ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షబానా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్టూడెంట్ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంలో స్కూల్ విద్యార్థినీలకు ప్రథమ చికిత్సను ఎలా చేయాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పేదప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బురుజుల గ్రామానికి చెందిన పులికొండకు గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ, ఇబ్బందికి గురికావడంతో గుండెకు సర్జరీ చేయాలని డాక్టర్లు తెలియజేయడంతో ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ స్పందించి ఆసుపత్రి ఖర్చులకు సహాయనిధి కింద రూ. 3లక్షలు మంజూరు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కును పులికొండకు అందజేశారు. అనంతరం వారు ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పిఎస్ కో-కన్వీనర్ రాంకొండ, వెంకటేశ్వర్లు, బురుజుల టీడీపీ నాయకులు మోహన్, శేఖర్, బురుజుల గ్రామ సర్పంచ్ రంగస్వామి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ లో ఘనంగా ముగిసిన స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాలా



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లె క్స్ లో గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో స్పెక్టాక్యులర్ స్పోర్ట్స్ గాలా ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా శ్రీ సంకల్ప్ పాఠశాలల అధినేత సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డి , ప్రిన్సిపాల్ బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మొదటిగా లెజుమ్స్, డంబుల్స్, నృత్యాలు అందరిని అబ్బురపరిచాయి, సంకల్ప్ లోగో చిహ్నం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. సంకల్ప్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రతి విభాగము నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రధానంచేసారు. వీటిలో బాగాంగా.. ట్రోఫీలు, పథకాలను, ప్రశంసా పత్రాలను అందించారు. వారి తల్లిదండ్రుల సమక్షం లో విద్యార్థులు తమ బహుమతులను అందుకున్నారు. పాఠశాల వాతావరణమంతా కరతాల ధ్వనుల మధ్య సందడిగా ఆనందసంబరాలతో ముగిసింది. ఈకార్యక్రమంలో పాల్గొని తమకు సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి, శ్రేయోభిలాషులకు పేరుపేరున పాఠశాల యాజమాన్యం వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




# అంతరించిపోతున్న నాటకాలను బ్రతికించండి

**- ప్రేక్షకులను ఆకట్టుకున్న వెలుగోడుకు చెందిన కళాకారులు**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పౌరాణిక, సాంఘిక నాటకాలు గతంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించే వారు. సినిమా రంగం వల్ల నాటక రంగానికి ఆదరణ తగ్గింది. జాతర్లు, తిరుణాళ్లలో, గ్రామీణ స్థాయిలో నాటకాలను ఇంకా ప్రదర్శిస్తూనే ఉన్నారు. నాటక రంగానికి ప్రభుత్వాలు చేయూత అందించాల్సిన అవసరం ఉంది. మిడ్తూరు మండలంలోని రోళ్లపాడు గ్రామంలో శ్రీ భరక సంజీవరాయ స్వామి దేవస్థానంలో 14వ వార్షికోత్సవ సందర్భంగా సత్యహరిశ్చంద్ర వారణాసి ఘట్టం నాటకాన్ని వెలుగోడుకు చెందిన కళాకారులు కళాత్మకంగా ప్రదర్శించారు. దేవస్థానం చైర్మెన్ పేరెడ్డి మురళీమోహన్ రెడ్డి, కార్యదర్శి వంగాల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హరిశ్చంద్రుడుగా వెలుగోడుకు చెందిన వడ్డె శ్రీనివాసులు, చంద్రమతిగా అపర్ణ, నక్షత్రకునిగా అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కంచెర్ల దానమయ్య, లోహితాసుడుగా పవిత్ర, సంగీతం రామచంద్రరావులు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కళాకారులను గ్రామస్తులు సన్మానించారు.



నాటక ప్రదర్శన దృశ్యం

# పాదయాత్రగా కందిమల్లయ్యపల్లెకు బయలుదేరిన భక్తులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి భక్తులు కర్నాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా తర్జాపురం ఆత్కురు , ఉగనహల్లి తదితర ప్రాంతాలలోని భక్తులు శ్రీ పాదయాత్రగా బయలుదేరి శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దర్శనార్థం కందిమల్లయ్యపల్లెకు బయలుదేరారు. వారు శనివారంనాడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి వీరప్పయ్య నేలమఠం నందు స్వామి వారిని దర్శించుకొని తిరిగి పాదయాత్ర కొనసాగించారని ఆలయ అర్చకులు శ్రీనివాసాచారి తెలిపారు.



## బరక సంజీవరాయ స్వామి సన్నిధిలో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు



బల ప్రదర్శన చేస్తున్న ఎద్దులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో శ్రీ బరక సంజీవరాయ స్వామి తిరుణాల(14వ వార్షికోత్సవం) సందర్భంగా శనివారం రాష్ట్ర స్థాయి 4 పళ్ళ ఎద్దుల బల ప్రదర్శన మరియు పొట్టేళ్ల పందాలు అట్ట హాసంగా జరిగాయి. పొట్టేళ్ల పందాలను గ్రామ సర్పంచ్ పేరెడ్డి వెంకట రామిరెడ్డి ప్రారంభించారు. పొట్టేళ్ల పందాల్లో మొదటి విజేత:తిమ్మాపురం హనుమ 15 వేలు,రెండవది గుడిపాడు అనూష 10 వేలు,3 చింతలపల్లి భవేష్ 5 వేలు,4 గణేష్ 3 వేలు గెలుపొందిన వారికి ఆలయ ధర్మకర్త పేరెడ్డి మురళీ మోహన్ రెడ్డి నగదును అందజేశారు. అదే విధంగా రాష్ట్రస్థాయి ఎద్దుల బల ప్రదర్శన పందాలు ముగిశాయి.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి

**ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్స్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:**
రైతులు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, భూసారాన్ని కాపాడాలని ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్స్ బి.జనార్ధన్, ఎం.మునిరాజులు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామళ్ళకోట యూనిట్ పరిధిలోని నర్సాపురం గ్రామంలో మహిళా సంఘం సభ్యులతో ప్రకృతి వ్యవసాయ సామూహికంగా ఇన్‌పుట్స్ ఘనజీవామృతం తయారీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్స్ బి.జనార్ధన్, ఎం.మునిరాజుల ఆధ్వర్యంలో 200 కేజీల ఘనాజీవామృతాన్ని మహిళా సంఘాల మహిళు, రైతులతో కలిసి సామూహికంగా తయారు చేశారు. అలాగే 400 కేజీలు ఘనజీవామృతం ప్రతి ఎకరానికి వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఘనజీవామృతాన్ని వినియోగించడం వలన భూమి గుళ్ళభారి సారవంతమై, తేమని నిల్వ చేసుకొని బెట్టను అధికమించి మంచి దిగుబడులు వచ్చేలా ఉపయోగపడుతుందన్నారు. కావున గ్రామంలోని ప్రతి రైతు పకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ హుస్సేన్, ఐసిఆర్‌పిలు లక్ష్మిదేవి, బాలకృష్ణ, రామచంద్రుడు, దేవరాజు, రైతులు, మహిళా సంఘం మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘనజీవామృతాన్ని తయారు చేసిన మహిళ సంఘం సభ్యులు

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JUNE

(గత సంచిక తరువాయి....)

**36. ఇటీవల, CSC SPV 10,000 FPO CSCలుగా మార్చడానికి ఏ మంత్రిత్వ శాఖతో MOU సంతకం చేసింది?**
1. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
2. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ
3. రక్షణ మంత్రిత్వ శాఖ
4. MSMEల మంత్రిత్వ శాఖ

**37.'ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం 2024' థీమ్ ఏమిటి?**
1. ప్లానెట్ ఓషన్: అలలు మారుతున్నాయి
2. కొత్త లోతును మేల్కొల్పండి
3. పునరుజ్జీవనం: మహాసముద్రం కోసం సామూహిక చర్య
4. ది ఓషన్: లైఫ్ అండ్ లైవ్లీహుడ్స్

**38.ఇటీవల మరణించిన A J T జాన్సింగ్ ఏ రంగానికి చెందినవారు?**
1. వన్యప్రాణి సంరక్షకుడు
2. ఎంటర్టైనర్ 3. కవి
4. రాజకీయ నాయకుడు

**39.ఇటీవల, జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగిన ISSF ప్రపంచ కప్ 2024లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బంగారు పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?**
1. సౌరభ్ చౌదరి
2. దివ్యాన్ష్ సింగ్ 3. సరబ్జోత్ సింగ్
4. అభిషేక్ వర్మ

**40.ఇటీవల వార్తల్లో కనిపించే మోంగ్లా పోర్ట్ ఏ దేశంలో ఉంది?**
1. బంగ్లాదేశ్ 2. మయన్మార్
3. శ్రీలంక 4. భారతదేశం

**41. ఇటీవల వార్తల్లో కనిపించే 'డ్యూటీ డ్రాబ్యాక్ స్కీమ్' ప్రాథమిక ప్రయోజనం ఏమిటి?**
1. దిగుమతి సుంకాలు పెంచడానికి
2. ఎగుమతి చేసిన వస్తువులలో ఉపయోగించే వస్తువులపై కస్టమ్స్ మరియు సెంట్రల్ ఎక్సైజ్ సుంకాల సంఘటనలను తగ్గించడానికి.
3. ఎగుమతిదారులకు రుణాలు అందించడానికి
4. నాన్-కంప్లైంట్ ఎగుమతిదారులకు జరిమానా విధించడం

**42.ఇటీవల వార్తల్లో కనిపించే సుహెల్వా వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. ఉత్తర ప్రదేశ్
2. మధ్యప్రదేశ్ 3. రాజస్థాన్
4. గుజరాత్

**43. పారదర్శక సముద్ర దోసకాయలు మరియు గులాబీ రంగు సముద్రపు పందులు వంటి మనోహరమైన జంతువులను ఇటీవల కనుగొనడంలో ఏ రకమైన పర్యావరణ వ్యవస్థ సంబంధం కలిగి ఉంది?**
1. ఎడారులు
2. అగాధ మైదానాలు
3. కెల్ప్ అడవులు
4. మోంటేన్ అడవులు

**44.ఇటీవల, తూర్పు ఆసియా సమ్మిట్ (EAS) మరియు ASEAN రీజినల్ ఫోరమ్ (ARF) సీనియర్ అధికారుల సమావేశం (SOM) ఎక్కడ జరిగింది?**
1. బీజింగ్, చైనా
2. న్యూఢిల్లీ, భారతదేశం
3. బ్యాంకాక్, థాయిలాండ్
4. వియంటియాన్, లావో


**45.ఇటీవల వార్తలలో కనిపించే "అంటుకునే ద్రవ్యోల్బణం" అంటే ఏమిటి?**
1. ధరలలో తాత్కాలిక తగ్గుదల
2. సరఫరా మరియు డిమాండ్‌లో మార్పులకు ధరలు త్వరగా సర్దుబాటు చేసే దృగ్విషయం.
3. సరఫరా మరియు డిమాండ్‌లో మార్పులకు ధరలు త్వరగా సర్దుబాటు చేయని దృగ్విషయం.?
4. వినియోగ వస్తువుల ధరలలో గణనీయమైన తగ్గుదల

**46. ఇటీవల, భారత నావికాదళానికి మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్ ఎవరు?**
1. మోహన సింగ్
2. అనామికా బి రాజీవ్
3. ప్రియా పాల్
4. అర్చన కపూర్

**47.ఇటీవల, ప్రేమ్ సింగ్ తమాంగ్ ఏ హిమాలయ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు?**
1. ఉత్తరాఖండ్
2. సిక్కిం 3. అరుణాచల్ ప్రదేశ్
4. మేఘాలయ

**48.ఇటీవల, మధ్యప్రదేశ్‌లోని ఏ టైగర్ రిజర్వ్‌లో మొదటిసారిగా అరుదైన నాలుగు కొమ్ముల జింక కనిపించింది?**
1. వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్
2. కన్హా టైగర్ రిజర్వ్
3. పెంచ్ టైగర్ రిజర్వ్
4. పన్నా టైగర్ రిజర్వ్

**49. ఏ దేశం ఇటీవల తన కొత్త "డీప్ స్టాండ్-ఆఫ్"** లాంగ్-రేంజ్ ఎయిర్ లాంచ్ బాలిస్టిక్ క్షిపణిని AIR LORAని ఆవిష్కరించింది?
1. రష్యా 2. చైనా
3. ఇజ్రాయెల్ 4. భారతదేశం



**50.AIM - ICDK వాటర్ ఛాలెంజ్ 4.0', ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ సంస్థ యొక్క చొరవ?**
1. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్
2. నీతి ఆయోగ్
3. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్

**51.ఇటీవల సినీనటుడు పవన్ కళ్యాణ్ ఏ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయ్యారు?**
1. ఆంధ్రప్రదేశ్
2. కర్ణాటక 3. తమిళనాడు
4. ఒడిషా

**52.ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన సౌలోస్ క్లాస్ చిలిమా ఏ దేశ ఉపాధ్యక్షుడు?**
1. రువాండా 2. మారిషస్
3. మలావి 4. టాంజానియా

**53.ఇటీవల వార్తల్లో చూసిన గాంధీ సాగర్ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. మధ్యప్రదేశ్
2. ఉత్తర ప్రదేశ్ 3. మహారాష్ట్ర
4. కర్ణాటక

**54.ఇటీవల, 'జపాన్ ఇండియా మారిటైమ్ ఎక్సర్‌సైజ్ 2024 (JIMEX-24) ఎక్కడ ప్రారంభించబడింది?**
1. గుజరాత్, భారతదేశం
2. యోకోసుకా, జపాన్
3. టోక్యో, జపాన్
4. చెన్నై, భారతదేశం

**55.ఇటీవల, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (UNGA) ఏ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరం'గా ప్రకటించింది**
1. 2024 2. 2025
3. 2026 4. 2027

**56. పెమా ఖండు ఇటీవల ఏ ఈశాన్య రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు?**
1. అరుణాచల్ ప్రదేశ్
2. అస్సాం 3. మణిపూర్
4. మిజోరం

**57.2025లో పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్‌ను ఏ దేశం నిర్వహిస్తుంది?**
1. జర్మనీ 2. ఫ్రాన్స్
3. భారతదేశం? 4. మలేషియా

**58.ఏ సంస్థ ఇటీవల 'గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్' నివేదికను విడుదల చేసింది?**
1. ప్రపంచ బ్యాంకు? 2. UNEP
3. UNDP 4. ILO

**59.ఇటీవల, ఆర్మీ స్టాఫ్ తదుపరి చీఫ్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1. ముఖేష్ చద్దా
2. ఉపేంద్ర ద్వివేది
3. ధీరేంద్ర సింగ్
4.మంజీత్ కుమార్

**60.రాష్ట్రంలో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ఇటీవల ఏ రాష్ట్రం 'ముఖ్య మంత్రి నిజుత్ మొయినా (MMNM)' పథకాన్ని ప్రారంభించింది?**
1. మణిపూర్ 2. నాగాలాండ్
3. సిక్కిం 4. అస్సాం

**61. ఇటీవల వార్తల్లో చూసిన జోషిమత్ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. హిమాచల్ ప్రదేశ్
2. ఉత్తరాఖండ్? 3. మేఘాలయ
4. అరుణాచల్ ప్రదేశ్

**62.కొత్త క్రిమినల్ చట్టాల గురించి సమాచారాన్ని అందించడానికి NCRB ఇటీవల ప్రారంభించిన మొబైల్ యాప్ పేరు ఏమిటి?**
1. NCRB సమర్థ్
2. NCRB సహాయక్
3. NCRB సంగ్రా
4. క్రిమినల్ లాస్ యొక్క NCRB సంకలన్

**63. డ్రోన్లు, క్షిపణులు మరియు సైబర్ సాంకేతికతలపై సహకరించడానికి ఇటీవల ఏ ఏరోస్పేస్ కంపెనీ UAE యొక్క ఎడ్జ్ గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది?**
1. అదానీ డిఫెన్స్
2. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్
3. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ
4. మహీంద్రా ఏరోస్పేస్

**64.ఇటీవల వార్తల్లో కనిపించిన 'నాగాస్త్ర-1' అంటే ఏమిటి?**
1. భూమి పరిశీలన ఉపగ్రహం
2. మ్యాన్-పోర్టబుల్ సూసైడ్ డ్రోన్‌లు
3. న్యూక్లియర్ బాలిస్టిక్ జలాంతర్గామి
4. ఎక్సోప్లానెట్

**65. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం "మన్నుయిర్ కాతు మన్నుయిర్ కాప్పోమ్" పథకాన్ని ప్రారంభించింది?**
1. ఆంధ్రప్రదేశ్ 2. తమిళనాడు
3. కర్ణాటక 4. కేరళ

**66.ఇటీవల, WHO "సాంప్రదాయ వైద్యంలో ప్రాథమిక మరియు సాహిత్య పరిశోధన" కోసం WHO సహకార కేంద్రం (CC)గా ఏ వైద్య సంస్థను నియమించింది?**
1. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (NIIMH), హైదరాబాద్
2. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, జైపూర్
3. AIIMS, ఢిల్లీ
4. KGMU, లక్నో

**67.ఇటీవల, సిరిల్ రామఫోసా ఏ దేశ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యారు?**
1. కెన్యా 2. రువాండా
3. దక్షిణాఫ్రికా 4. నైజీరియా

**68. భారతీయ కళలు మరియు సంస్కృతిని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇటీవల ఏ సంస్థ మరియు సన్సద్ టీవీ ఒప్పందంపై సంతకం చేశాయి?**
1. లలిత కళా అకాడమీ
2. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (INTACH)
3. ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (IGNCA)
4. సంగీత నాటక అకాడమీ

**69.50వ G-7 లీడర్స్ సమ్మిట్‌ను ఏ దేశం నిర్వహించింది?**
1. ఇటలీ
2. ఫ్రాన్స్ 3. యు.కె.
4. కెనడా

**70.ఇటీవల, ఈక్వెస్ట్రియన్‌లో త్రీ స్టార్ గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్‌ను గెలుచుకున్న మొదటి భారతీయుడు ఎవరు?**
1. రోష్ని శర్మ
2. శ్రుతి వోరా
3.అలీషా అబ్దుల్లా
4. కళ్యాణి పోటేకర్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 36) 1 | 37)2 | 38)1 | 39)3 | 40)1 |
| 41)2 | 42)1 | 43)2 | 44)4 | 45)3 |
| 46)2 | 47)2 | 48)1 | 49)3 | 50)2 |
| 51)1 | 52)3 | 53)1 | 54)2 | 55)2 |
| 56)1 | 57)3 | 58)1 | 59)2 | 60)4 |
| 61)2 | 62)4 | 63)1 | 64)2 | 65)2 |
| 66)1 | 67)3 | 68)3 | 69)1 | 70)2 |

**Dr. P. Harish,**
Director
Perfect Academy,
Hyderabad.



# వాహనదారులు హెల్మెట్ ధరించాలి



ఆటోను తనిఖీ చేస్తున్న ఎస్సై కేశవ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మోటర్ సైకిల్ నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన పత్రాలను తనవద్దే ఉంచుకోవాలని ఎస్సై కేశవ సూచించారు. శనివారం మండలంలోని దుద్యాల, కొత్తపల్లి గ్రామాల్లో వాహనాల తనిఖీలను చేపట్టారు. పలు వాహనాలకు హెల్మెట్, సక్రమంగా పత్రాలు లేని ఆటోలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై కేశవ మాట్లాడుతూ ఆటోను నడిపే వారు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్లు ఉండాలని అన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన, గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. శనివారం ఆలయంలోని అలంకార మండపంలో వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ వేద మంత్రాలతో ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ మధులచే గణపతి పూజ, పుణ్యాహవాచనం కార్యక్రమాలు నిర్వహించి ఆహ్వాన, గోడపత్రికలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరణ చేశారు. నేటి నుంచి పలు పట్టణాల్లో ఈ గోడపత్రికలను అతికించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులను ఆహ్వానిస్తారు. ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందించి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు అర్జున శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన శర్మ, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, ఏఈ రవికుమార్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ప్రసాద్, అర్చకులు పాల్గొన్నారు.

# నంద్యాలలో బీజేపీ సంబరాలు

**– నీతి నిజాయితీకి పట్టం కట్టిన డిల్లీ ఓటర్లు**
**– బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కశెట్టి కృష్ణమూర్తి**



నంద్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ సంబరాల దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించడంతో నంద్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ సంబరాలు జరుపుకుంది. బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆదేశాల మేరకు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కశెట్టి కృష్ణమూర్తి నాయకత్వంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదుట బాణా సంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ డిల్లీ ప్రజలు నీతి నిజాయితీకి పట్టం కట్టారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్రశేఖర్, స్వామిరెడ్డి, ఎర్రమల బాలముణి, చింతా నాగేశ్వరరావు, ఇనుగూరి రమేష్‌బాబు, ప్రసన్న లక్ష్మి, సృజన్, మోహన్‌రెడ్డి, రామారావు, బాష, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయిపల్లె చేరిన అహోబిలేసుడు



పూజలందుకుంటున్న నరసింహా స్వామి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** అహోబిల లక్ష్మి నరసింహా స్వామి పారువేట ఉత్సవ పల్లకి మండలంలోని సర్వాయిపల్లె గ్రామానికి శనివారం చేరుకుంది. గ్రామ పెద్దలు ఆవుల రాఘవేంద్రారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ షరాబ్, ఉమాదేవి దంపతులు, వీఆర్‌వో లక్ష్మి చెన్నప్ప, ప్రహలాదశెట్టి వంశీయులు పూజా సామాగ్రి, మేళ తాళాలతో ఎదురేగి వెళ్ళి స్వామివారికి పూజలు నిర్వహించి గ్రామంలోకి ఆహ్వానించారు. పండుగ వాతావరణంలో స్వామివారి పల్లకి గ్రామ శివారుల్లోని కోనేటి వద్దకు చేరుకుంది.

**నేడు ప్రత్యేక అభిషేక పూజలు:** స్వామివారు కొండ దిగినప్పటి నుంచి సర్వాయిపల్లె గ్రామంలో ప్రహలాదశెట్టి వంశీయులు నిర్మించిన కోనేరు వద్ద పంచామృతాభిషేకాలు, నూతన వస్త్ర అలంకరణ సేవలు అహోబిల పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించడం అనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి మండలలోని గ్రామాల ప్రజలందరూ తరలివెళ్తారు.

## గోనెగండ్ల లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలో గత రెండు రోజులుగా పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, అందులోని చెత్తను గ్రామ శివార్లకు తరలించడం, బ్లీచింగ్ పౌండర్ వీదుల్లో, మురికి కాలుల్లో చల్లడం దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని. గ్రామంలో ఏదైన సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్ కోరారు. అంటురోగాలు ప్రభలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# క్రికెట్ ఫైనల్ విజేత కంబదహాల్ టీం..



విజేతగా ట్రోఫీతో కంబదహాల్ టీం

**సి.బెళగల్ మేజర్ న్యూస్:** కులూరు, కంబదహాల్ జట్ల మధ్య శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కంబదహాల్ జట్టు విజేతగా నిలిచింది.ఎమ్మిగనూరు మండలం టీఎస్. కులూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సక్రావళిఊరుసు సందర్బంగా నిర్వహించిన ఓపెన్ టెన్నిస్ బాల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో 40టీమ్ లు పాల్గొనగా అందులో నుండి కులూరు జట్టు, కంబదహాల్ జట్లు ఫైనల్ చేరాయి. ఫైనల్లో మొదట టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న కంబదహాల్ టీమ్ నిర్ణత ఐదు ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 98 పరుగులు చేయగా అందులో ఓపెనర్ చిన్ని గిడ్డి 51పరుగులతో అర్ధశతకం సాధించి టాప్ స్కోరర్ గా నిలిచాడు, మరోపక్క అచి తూచి ఆడిన బ్యాట్స్ మాన్ కుమార్ 36 పరుగులతో ప్రత్యర్థి కులూ రు టీమ్ ముందు భారీ టార్గెట్ ఉంచారు. టార్గెట్ రీచ్‌లో తడబడిన కులూరు టీమ్ కనీస పోటీఇవ్వలేక ఛాతికిలబడింది కేవలం 3.4ఓవర్లడి 16పరుగులకు ఆలౌట్ అయింది. శ్రీరాం, వెంకటేష్ లు పదునైన బంతులతో ప్రత్యర్థి జట్టు కు చుక్కలు చూపించారు. దీనితో క్రికెట్ టోర్నమెంట్ యాజమాన్యం కంబదహాల్ టీంను ఫైనల్ విజేతగా ప్రకటించి మోమెంటో కప్ అందించి 15016/- రూపాయల నగదు అందించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహక దాత కీ,,శే. డీలర్ మదన్న జ్ఞాపికార్ధం, రామాజినేయులు,గోరంట్ల ఆర్గనైజర్ గోపాల్, నాగార్జున, రామాంజి, ఓబులేష్‌పాల్గొన్ని నిర్వహించారు.

# స్వయం ఉపాధి కల్పనకు కృషి చేస్తాం.. డాక్టర్ గోరంట్ల జోనస్





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పనకు కృషి చేస్తామని కర్నూల్ మేత్రాసన పీఠాధిపతులు డాక్టర్ గోరంట్ల జ్వానెస్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో యువత సదస్సు నిర్వహించారు. మేత్రాసన యువత డైరెక్టర్ ఫాదర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కర్నూల్ మేత్రాసన పీఠాధిపతులు గోరంట్ల జ్వనెస్ నిస్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ యువత జీవన స్థితిగతులను తెలుసుకునిందుకే ఈ సదస్సు నిర్వహించామన్నారు. నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. మేత్రాసనం ద్వారా నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సుల గురించి యువతకు వివరించారు. యువత ఈ అవకాశాన్నివినియోగించుకొని సూచించారు. కేడిఎస్ఎస్, డాన్ బోస్కో, గృహిణి చైతన్య సెంటర్ల ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతకు కర్నూల్ మేత్రాసనం ఎప్పుడు చేదోడు వాదోడుగా ఉంటుందని, దిశ నిర్దేశం చేస్తూ జీవన ప్రయాణంలో తోడుగా ఉంటుందని పీఠాధిపతులు తెలిపారు. యువత చదువుకోడానికి కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. నంద్యాల జిల్లాలోని యువత స్థితిగతులను తెలుసుకొని, వారిని ఆర్థికంగా బలపడడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీన్ ఫాదర్ మర్రెడ్డి కోయలకుంట్ల డీన్ ఫాదర్ లు, ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ప్రసన్న, జిల్లాలోని అన్ని విచారణ గురువులు,యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చదవులరామయ్య కాలనీ సమస్యలు పరిష్కరించండి



సీసీరోడ్డు ,డ్రైనేజీ లేని చదువులరామయ్య కాలనీ వీధులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గత 35 ఏళ్లుగా మా చదువులరామయ్య కాలనీ సమస్యలు పట్టించుకున్న నాయకులు, అధికారులే లేరని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. గత 35 ఏళ్ల క్రితం కమ్యూనిస్టు నాయ లకులతో కలసి పోరాటం చేస్తే ప్రభుత్వం 100 గృహాలకు పట్టాలు ఇచ్చింది. ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి ఇంటి నుంచి పంచాయతీకి ఇండ్ల గుత్తలు కడుతున్నాము ఓట్లు కోసం వచ్చిన ప్రతి నాయకుడిని మా సమస్యలు పరిష్కరించమని వేడుకుంటున్నాము. అయినప్పటికి ఇప్పటి వరకు ఏ నాయకుడు మా కోర్కెలు తీర్చలేదని కాలనీ వాసులు వాపోత ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న పల్లెపండుగ కార్యక్రమంలో నైనా మా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజిలు, విధి దీపాలు, తాగునీటి కొళాయిలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1990 నుంచి ఇప్పటి వరకు చదువులరామయ్య కాలనీలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు నాయకులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కాలనీ పెద్దలు చెన్నలరాయుడు, సూరి, అంజి, రామక్క, ఈరన్నలతో పాటు కాలనీ వాసులు కోరుతున్నారు.



చెన్నలరాయుడు

**మాకాలనీలో సీసీరోడ్డు డ్రైనేజి ఏర్పాటు చేయండి: చెన్నలరాయుడు, చదవులరామయ్య కాలనీ, గోనెగండ్ల :** గత 35 ఏళ్లుగా మా కాలనీని ఏ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదు. సీసీరోడ్డు డ్రైనేజి లు లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో నైనా మా కాల నీలో సీసీరోడ్లు, డ్రైనేజి పనులు చేసడితే బాగుంటుంది. అధికారులు స్పందించాలి.

## ఇండియన్ గ్లోబల్ హైస్కూల్ లో మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** భారత మూడవ మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలను అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి.అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హై స్కూల్ లో శనివారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జి వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ దస్తగిరి భాష, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థి బృందం తో కలిసి డాక్టర్ జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మార్చిలో జరిగేపదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని సరస్వతి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రముఖ స్వాతంత్రయధుడిగా, రాజకీయ నాయకుడిగా, విద్యావేత్తగా, గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఖ్యాతి గాంచారని కొనియాడారువారు 23 సంవత్సరాలు వయసులోనే ఢిల్లీ దగ్గర ఒక జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించారన్నారు. వారు గాంధీజీతో కలిసి స్వాతంత్ర పోరాటం, వివిధ జాతీయ ఉద్యమాలలో పాల్గొని తన సంపదను దేశం కోసం అర్పించిన త్యాగశీలి అన్నారు. జాకీర్ హుస్సేన్ భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే బేసిక్ విద్యపై కఠోర పరిశ్రమ చేశారని ప్రశంసించారు. భారతదేశంలో విద్యాభివృద్ధికి శ్రమించిన గొప్ప మేధావి, ఉత్తమ దార్శ నీకునిగా, భారత విద్య విభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందారన్నారు. స్వతంత్ర భారతం తర్వాత బీహార్ గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా దేశ సేవ,ప్రజాసేవలో తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. వారి ఆశయం విద్య అనే జ్ఞాన సంపదతో భారతదేశం అభివృద్ధి చెందుతుందని ఆచరణ దిశగా మార్గదర్శకం చేశారని అమీర్ భాష వివరించారు.



సూర్య

ఆదివారం | 09 ఫిబ్రవరి 2025

## మతిభ్రమించి మానసిక రోగులుగా మారిన వైసీపీ నాయకులు



మాట్లాడుతున్న ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ నాయకులు మానసిక రోగులుగా మారి మతితప్పి ప్రవర్తిస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆళ్లగడ్డ లోని తమ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మతితప్పిన వైసీపీ నాయకులకు వారి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తీసుకుని వెళ్లి చికిత్స అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్యే అఖిలప్రియ సూచించారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ కార్యకర్తలను కూర్చోబెట్టుకొని చాలా విషయాలు చెప్పడంతో వారంతా మతిభ్రమించి ఊర్లలో తిరుగుతున్నారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల కాలంలో ఎన్నెన్నో అరాచకాలు జరిగాయంటూ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి మాట్లాడే తీరుకూడా భిన్నంగా ఉందని వైసిపి పార్టీ రాష్ట్రంలో ఇంకా బతికే ఉందని ఆయన మాట్లాడడం చూస్తుంటే ఎంతో హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఇప్పుడు వైసీపీ పార్టీ జీవించలేదని ఎవరైనా అంటున్నారా అంటూ? ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రశ్నించారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నాయకులు కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టి కేసులలో ఇరికించారో ఆయనకు తెలియదా అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తొమ్మిది నెలల కాలంలో తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యర్థులపై కూడా కేసులు పెట్టి ఎవరిని ఇబ్బందులు పెట్టవద్దని జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. మళ్లీ కొత్తగా 2.0అనే అంశాన్ని మళ్ళీ తెరపైకి తీసుకొని వచ్చారని ఎమ్మెల్యే అఖిలప్రియ విమర్శించారు. 1. 0 కే దిక్కులేదు ఇక 2.0 ఎక్కడ ఉందంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేయాలన్న ఒక ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మాత్రమే అది సాధ్యపడుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.

## అహ్లాదకరం శ్రీ సిద్దేశ్వరస్వామి లంకాదహనం

★ హజరైన రాజకీయ నాయకులు..భక్తజనం



విద్యుత్ అలంకరణలో సిద్దేశ్వరస్వామి



ఎద్దులతో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద గ్రామంలో కొండ గుహలో కొలువైన శ్రీ సిద్దేశ్వరస్వామి జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి దేవాలయం ప్రాంగణంలో జరిగిన లంకాదహన కార్యక్రమం భక్తులకు కనువిందు.. కమనీయం.. అహ్లాదకరంగా జరిగింది. సిద్దేశ్వర స్వానికి ప్రత్యేకంగా పూజలు,పల్లకోత్సవం నిర్వహించిన తరవాత లంకాదహన కార్యక్రమం నిర్వహించారు. పూల,భూచక్రాలు, పాము, చెట్ల,ఔట్లు,వివిధ ఆకృతిలో రంగు రంగుల బాణాలను కాల్చాడంతో భక్తులు కొండపై దేవాలయ ప్రాంగణంలో తినుబండారాలను తింటు లంకాదహదాన్ని తిలకించారు. బాణాలను కాల్చుతుంటే పిల్లలు కేరింతలు కొట్టారు. ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు మండలం నుండి కాకుండా సమీప కార్ణటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ,ఎద్దులతో బండలాగుడు పోటీలు నిర్వహించారు. గెలుపోందిన ఎద్దులను ఊరేగించారు. ఉత్సవాలను తిలకించడానికి ఎమ్మెల్యే విరుపాక్షి,టీడీపీ తాలూక ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ హజరైయ్యారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును నిర్వహించారు. ఉత్సవాలకు నిర్వహకులు పంపనగౌడ,శివనగౌడ,వివిధ పార్టీల నాయకులు,భక్తులు పాల్గోన్నారు.

## ఆదర్శ స్కూల్ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

**పదిమంది విద్యార్థినీలకు అస్వస్థత ..**
**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు రాజు నాయుడు

**గడివేముల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆదర్శ పాఠశాల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ తో పదిమంది విద్యార్థినులకు అస్వస్థకు గురయ్యారు. గత ఆదివారము నాడు మధ్యాహ్నం సమయంలో చికెన్‌తో తయారుచేసిన ఉడికి ఉడికని ఆహారం తీసుకోవడంతో విద్యార్థినీలు అస్వస్థకు గురై వాంతులు చేసుకున్నారు. ఈ విషయం ఆలస్యంగా వెలు గులోకి రావడంతో హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థినిల తల్లిదండ్రులు అన్నారు. వంటల నాణ్యత లేకపోవడమా లేక పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని విద్యార్థి సంఘం నాయకుడు రాజు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అస్వస్థకు గురైన విద్యార్థినీలకు రహస్యంగా వైద్యం అందించారని తెలిపారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళనలు చేపడతామని విద్యార్థి సంఘం నాయకుడు రాజు నాయుడు తెలిపారు.

## మంచి అవకాశాల కోసం వెంటపడాలి..!


– మాజీ ఎంపి టీజీ వెంకటేష్



మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిథి :** మారుతున్న కాలానికి అనుగుణంగా మంచి అవకాశాల కోసం క్రీడాకారులు సాధన చేసి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక కర్నూలు క్లబ్ టెన్నిస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 8వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మీ సాధనకు అనుగుణంగా విద్య,ఉద్యోగ అవకాశాలు ఉండే క్రీడలను ఎంచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు నిరంతర శారీరక శ్రమ ద్వారా రాణిస్తే ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాసవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ధన్య,రాష్ట్ర సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు,జిల్లా సంఘం కార్యదర్శి నవీన్ శావల్,పీఠల సంఘం ప్రతినిధి కొండేపి చిన్న సుంకన్న,సుప్రియ గీత సంఘం ప్రతినిధులు రేవంత్,సురేష్,వ్యాయామ ఉపాధ్యాయులు గీత,సుప్రియ,రంగస్వామిలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులను ఆరాతీసిన మంత్రి బి.సి



మంత్రి బి.సికి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను అడిగి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. శనివారంనాడు శ్రీశైలం దేవస్థానంలో ఈ.ఒ శ్రీనివాసరావు ఆలయ పండితులు మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ బ్రహ్మోత్సవాల సన్నధతపై ఈ నెల 10వ తేదీన ఆలయ కమ్యాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగు ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు భద్రతా చర్యలు తదితర వాటిపై మంత్రి ఈ.ఒను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అధికారులు శ్రీశైల మల్లికార్జునస్వామి , బ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను ఆలయ డైరీని క్యాలండర్‌ను అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధికారులు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గత వైసీపీ పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత పాలకులను కలిసే పరిస్థితి లేకపోవడంతో దళారులను నమ్మి మోసపోయారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ రాజ్యాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. నంద్యాలలో తానే స్వయంగా ప్రతి శనివారం టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలను వీలైనంత వరకు అక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, తదితర సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించామని సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## పోలీసులమంటూ బెదిరించి దోపిడీ

**రూ.30 వేలు అపహరణ**
**ఇద్దరిని చితకబాదిన దుండగులు**

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** కర్నూలు తాలూకా యుపిఎస్ ఏరియాలోని నిర్జూరు గ్రామము సమీపములో శనివారం సాయంత్రం ఐదు గంటలకు బైకు పై వస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు పోలీసులమంటూ బెదిరించి రూ.30 వేలు అపహరించుకున్న సంఘటన చోటుచుసుకుంది. తెలిసిన వివరాలు మేరకు.. నిర్జురు గ్రామస్తులు చిన్న మద్దిలేటి మరియు నడిపి మల్లేటి అను ఇద్దరు అన్నదమ్ములు టూవీలర్ వాహనం మీద పంచలింగాల నుండి నిర్జూరు గ్రామముకు శనివారం సాయంత్రం వెళ్లేటప్పుడు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్‌విల్లర్ సుమో వాహనము నందు వచ్చి పోలీసోళ్ళు అని చెప్పి టూ విల్లర్ వాహనానికి అడ్డంగా వాహనాన్ని పెట్టి ఇద్దరు అన్నదమ్ముల వద్ద నుండి రూ.30 లు నగదు తీసుకొని ఇనుప రాడ్లతో కొట్టినారని సమాచారం. బాధితులు కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ నందు పోగా హాస్పిటల్లో ఉన్న ఓపి పోలీసు వారు కంప్లైంట్ తీసుకోకుండగా ముందు మీరు ట్రీట్మెంట్ చేపించుకోండి అని చెప్పినారని, బాధితులు చికిత్స పొంది నిర్జూరు గ్రామంలో ఉన్న వారింటికి వెళ్లిపోయారని సమాచారం. దీని పైన పోలీసులు ఉన్నతాధికారులు స్పందించాలని బాధితులు కోరుతున్నారు.




గుర్తు తెలియని వ్యక్తులు వాడిన వాహనం





గాయాలపాలైన బాధితులు